www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
గురువారం 18 మే 2023

ఎంఈవోగా బాధ్యతల స్వీకరణ



కాసిపేట : మండల విద్యాధికారిగా ప్రభాకర్ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. తాండూర్ ఎంఈవోగా విధులు నిర్వర్తిస్తున్న ప్రభాకర్ ఇటీవల కాసిపేట ఇంఛార్జ్ ఎంఈవోగా బాధ్యతలు, తీసుకున్నారు. ప్రస్తుతం పూర్తి బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ ఎంఈవోగా పని చేసిన ధర్మారావుపేట హెచ్ఎం, జిల్లా పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ దామోదర రావు వ్యక్తి కారణాలతో ఎంఈవో బాధ్యతల నుంచి తప్పుకోవడంతో పూర్తి ఎంఈవోగా ప్రభాకర్‌కు బాధ్యతలను అప్పగించారు. బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఎంపీపీ రొడ్డ లక్ష్మీ, తహసీల్దార్ దిలీప్ కుమార్, ఎంపీడీవో ఎంఎ అలీంలను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో సీసీవో రాంబాబు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ సౌజన్య సీఆర్పీలు తిరుపతి, వక్గాదేవి, ఐఈఆర్పీలు శ్రీలత, శ్రీరామ్, మెసెంజర్ సోదారి సురేశ్ పాల్గొన్నారు.

న్యూట్రిషన్ ప్లస్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



కాగజ్‌నగర్ : కాగజ్‌నగర్ పట్టణంలోని న్యూట్రిషన్ ప్లస్ ఆధ్వర్యంలో బుధవారం మజ్జిగ పంపిణీ చేశారు. స్థానిక రాజీవ్ చౌరస్తాలో మార్కెట్‌కు వచ్చే పాదచారులు, వాహనదారులకు ఈ మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు డాక్టర్ సుమిత్ మాట్లాడుతూ ప్రస్తుతం ఎండలు మండుతుండడం, సమీప గ్రామాల నుండి వచ్చే ప్రజలు ఎండ వేడికి ఇబ్బందులు పడుతుండడంతో ఈ సేవా కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. దాతల సహకారంతో ప్రతీ వారం ఈ కార్యక్రమం చేపట్టేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూట్రిషన్ ప్లస్ టీం సభ్యులు పాల్గొన్నారు.

జొన్న కొనుగోళ్లపై ఆంక్షలు..!

- ఎకరానికి కేవలం 5.16క్వింటాళ్లకే పరిమితం
- పండిన పంటను విక్రయించలేని స్థితిలో అన్నదాతలు
- దళారులకు అమ్ముకోవాల్సి వస్తుందని ఆవేదన
- పరిమితి పెంచాలని ప్రభుత్వానికి రైతుల వినతి

ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొని పండిన పంటను కూడా మార్కెట్‌లో అమ్ముకోలేని పరిస్థితి. ప్రభుత్వం జొన్న కొనుగోళ్లలో ఆంక్షలు విధించడంతో పూర్తి పంటను విక్రయించలేని దీనస్థితిని అన్నదాతలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఎకరానికి కేవలం 5క్వింటాళ్ల 16కిలోల వరకు మాత్రమే కొనుగోలు చేస్తామని స్పష్టం చేయడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. వాస్తవానికి ఎకరానికి 15 క్వింటాళ్ల నుంచి 20క్వింటాళ్ల వరకు దిగుబడి రావడం.. ప్రభుత్వం మాత్రం కొనుగోళ్లను కేవలం 5క్వింటాళ్లకే పరిమితం చేయడంతో మిగితా పంటను ఏం చేయాలో దిక్కుతోచని స్థితిని ఎదుర్కొంటున్నారు. గత్యంతరం లేక తక్కువ ధరకు దళారులకే విక్రయించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది వరకు శనగ కొనుగోళ్లకు కూడా పరిమితి విధించిన ప్రభుత్వం..తాజాగా జొన్న పంటకూ అదే పద్ధతి అనుసరిస్తుండటంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వం పరిమితిని 15క్వింటాళ్లకు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.



ఆదిలాబాద్ జిల్లా తాంసి మండల కేంద్రానికి చెందిన ఈ రైతు పేరు రాడారపు అనిల్. రబీ సీజన్‌లో మూడు ఎకరాల్లో జొన్న పంట వేశారు. ఎకరానికి 15క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. ఈ లెక్కన ఈ రైతు వద్ద 45క్వింటాళ్ల జొన్నలు ఉన్నాయి. ప్రభుత్వ నిబంధన ప్రకారం కేవలం 15క్వింటాళ్లు మాత్రమే మార్కెట్‌లో విక్రయించి.. మిగితా పంటను దళారులకు విక్రయించాల్సిన వస్తుంది. ఇలాంటి రైతులు ఈ అనేక మంది ఈ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పత్తి పంటతో పాటు జొన్న పంటకు అదే ప్రాధాన్యత ఉంటుంది. ప్రతి ఏటా రబీ సీజన్‌లో రైతులు జొన్న పంట వేసి ప్రయోజనం పొందుతుంటారు. కానీ ఇటీవల కురిసిన వడగండ్ల వర్షానికి పంటంతా నేలవాలడంతో దిగుబడిపై తీవ్ర ప్రభావం పడింది. ఇలా ప్రకృతి విపత్తులను ఎదుర్కొని పండించిన పంటను అమ్ముకునేందుకు సైతం రైతులు తంటాలు పడాల్సి వస్తోంది. ప్రభుత్వం కేవలం ఎకరానికి 5.16క్వింటాళ్ల మాత్రమే కొనుగోలు చేస్తామని స్పష్టం చేయడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఇంత తక్కువ కొనుగోలు చేస్తే మిగితా పంటను తాము ఎక్కడ అమ్ముకోవాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతేడాది ఇదే జొన్న పంటను ప్రభుత్వం 9.90క్వింటాళ్ల వరకు కొనుగోలు చేసిందని..కానీ ఈ ఏడాది మరింత తక్కువ పరిమితి విధించడంతో దిక్కుతోచని పరిస్థితి ఎదుర్కోవాల్సి వస్తోందని చెబుతున్నారు. ఆదిలాబాద్ జిల్లాలోనే సుమారు 30వేల ఎకరాల్లో జొన్న పంట సాగైంది. మిగితా మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాల్లోనూ వేలాది ఎకరాల్లో



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతు నాయకులు(ఫైల్)

సాగు చేశారు. ప్రభుత్వం ఇది వరకు శనగ కొనుగోళ్లకు కూడా ఆంక్షలు విధించడంతో అనేక మంది రైతులు దళారులకు విక్రయించాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దళారుల విక్రయించాల్సిన పరిస్థితి..!

ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా జొన్న పంటను కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఇదే తరుణంలో తక్కువ పరిమితితో కొనుగోలు చేస్తామని చెప్పడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పండిన ప్రతి గింజా కొనుగోలు చేస్తామని చెబుతున్న ప్రభుత్వం.. ఇలా ఆంక్షలు విధించడం సరికాదని చెబుతున్నారు. ప్రభుత్వం జొన్నకు మద్దతు ధర రూ.2970గా నిర్ణయించింది. ఇప్పటికే ఖరీఫ్‌లో అధిక వర్షాలతో పత్తి పంట తీవ్రంగా దెబ్బతినడంతో ఆర్థిక నష్టాలను చవిచూసిన రైతులు తాజాగా జొన్న పంట అయినా ఆదుకుంటుందని భరోసాతో ఉన్నారు. కానీ ప్రభుత్వం ఇలా కొనుగోళ్లకు పరిమితి విధించడంతో లబోదిబోమంటున్నారు. మార్కెట్‌లో విక్రయించి మిగిలిన పంటను గత్యంతరం లేక దళారులకు విక్రయించాల్సి వస్తుంది. ఇది వరకు శనగ పంటను సైతం తక్కువ ధరకు విక్రయించి నష్టపోయిన రైతులు తాజాగా జొన్న పంటకూ అదే పరిస్థితి ఎదురుకానుండటంతో ఆర్థిక ఇబ్బందులు మరింత రెట్టింపు కానున్నాయి. ప్రభుత్వం తప్పనిసరిగా ఎకరానికి 15క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయాలని పట్టుబడుతున్నారు. ఇది వరకే జిల్లా ఉన్నతాధికారులకు కలిసి వినతిపత్రాలు అందజేసిన అన్నదాతలు ఈ విషయంపై దృష్టిసారించాలని కోరుతున్నారు.



పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలి : బండి దత్తాత్రి, అఖిలపక్ష రైతు సంఘం నాయకుడు

ప్రభుత్వం జొన్న పంటను ఎలాంటి పరిమితులు విధించకుండా కొనుగోలు చేయాలి. ఎకరానికి 5.16క్వింటాళ్ల మాత్రమే కొనుగోలు చేస్తామని చెప్పడం సరికాదు. జొన్న రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంటుంది. పరిమితులు ఎత్తివేయడంతో పాటు జొన్న కొనుగోళ్లను త్వరగా ప్రారంభించాలి.

పెంచాలని ప్రభుత్వానికి నివేదించాం : ప్రవీణ్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ డీఎం

ప్రభుత్వం జొన్న పంటను ఎకరానికి 5.16క్వింటాళ్ల కొనుగోలు చేయాలని ఆదేశించింది. కానీ జిల్లా రైతుల విజ్ఞప్తి మేరకు పరిమితిని పెంచాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. అక్కడ్నుంచి తదుపరి ఆదేశాలు రాగానే కొనుగోళ్లపై చర్యలు తీసుకుంటాం.

మనస్తాపంతో విద్యార్థి ఆత్మహత్య

నవతెలంగాణ - సిర్పూర్(టీ)



ఇంటర్ మీడియట్‌లో తక్కువ మార్కులు వచ్చాయని ఆజ్మీర వైష్ణవి(18) మనస్తాపానికి గురై పురుగులమందుతాగి ఆత్మహత్య చేసుకున్నట్టు ఎస్ఐ దీకొండ రమేష్ తెలిపారు. కుటుంబీకులు, ఎస్ఐ వివరాల ప్రకారం చింతకుంట గ్రామానికి చెందిన ఆజ్మీర ఆలునాయక్ చిన్న కుమార్తె వైష్ణవి మందమర్రిలోని మహాత్మాగాంధీ జ్యోతిబాపూలే కళాశాలలో ఇంటర్ మీడియట్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసింది. ఈ నెల 9న వెలువడిన ఫలితాల్లో సహచరులకంటే తక్కువ మార్కులు వచ్చాయని ఇంట్లో తరచు చెబుతూ బాధపడుతుండేది. తండ్రి సర్దిచెప్పినప్పటికీ మంగళవారం ఇంట్లో తల్లిదండ్రులు లేనిది చూసి పురుగుల మందు తాగింది. అక్క వాసవి బాత్రుంలో బట్టలు ఉతుకుతుండగా పురుగులమందు తాగానని తెలిపింది. వెంటనే చుట్టుపక్కల వారికి సమాచారం అందించి హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. రాత్రి సమయంలో చికిత్స పొందుతూ మృతి చెందింది.

బదిలీలు, పదోన్నతుల్లో ప్రభుత్వం చొరవ చూపాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రాష్ట్ర ప్రభుత్వం ఆగమేఘాలపై తీసుకొచ్చిన బదిలీలు, పదోన్నతుల జీవోతో కొంతమంది ఉపాధ్యాయులు కోర్టుకెళ్లి స్టే తీసుకొచ్చారని, దీంతో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ మొత్తం ఆగిపోవడంతో ఉపాధ్యాయులు అయోమయంలో ఉన్నారని తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వలభోజు గోపీక్రిష్ణ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా బదిలీలు, ప్రమోషన్లకై ఎదురుచూస్తున్న ఉపాధ్యాయులందరు తీవ్ర నైరాశ్యంలోకి వెళ్లారని, ప్రభుత్వం తక్షణమే చొరవ చూపాలన్నారు. పాఠశాలలు ప్రారంభం కాకముందే ఈ వేసవి సెలవుల్లోనే బదిలీలు పదోన్నతుల ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న దృష్ట్యా విద్యార్థులందరికీ సకాలంలో యూనిఫామ్ పాఠ్యపుస్తకాలు అందేలా ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. ప్రతి పాఠశాలకు ఒక స్కావెంజర్‌ని తప్పకుండా నియమించాలని, ప్రభుత్వం ఇటీవల మన ఊరు మనబడి పాఠశాలలకు నైట్ వాచ్మెన్ నియమించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. తెలంగాణలో ఉన్న ప్రతి పాఠశాలకు భద్రత దృష్ట్యా నైట్ వాచ్మెన్‌ను నియమించాలని తపస్ జిల్లా శాఖ పక్షాన డిమాండ్ చేశారు. సమావేశంలో సహ అధ్యక్షులు అల్లూరి మనోజ్‌రెడ్డి, కొమ్మర యాదవ్ రావు, ఉపాధ్యక్షులు మెట్పల్లి గోపాలకృష్ణ, సింగిడి వెంకట్రాంరెడ్డి, మెస్రం రాజ్‌కుమార్, మోడల్ స్కూల్ కన్వీనర్ బోయర్ రాజశేఖర్ పాల్గొన్నారు.

ముగిసిన సీఎం కప్ క్రీడా పోటీలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

గ్రామీణ ప్రాంతాలకు చెందిన క్రీడాకారులను ప్రోత్సహించడంతో పాటు వారిలో గల క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహించిందని అడిషనల్ కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని మైదానంలో ఆదిలాబాద్ రూరల్ మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సీఎం కప్ పోటీలలో గెలుపొందిన జట్లకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్క విద్యార్థి ఆటల్లో ముందంజలో ఉండాలని కోరారు. జిల్లా స్థాయిలో నిర్వహించే క్రీడల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గండ్రత్ రమేష్, ఎంపీడీఓ లక్ష్మీ కాంత్‌రావు, డివైఎస్ఓ వెంకటేశ్వర్లు, ఎంపీఓ ఆనంద్, ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు బాలూరి గోవర్ధన్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

ఖానాపూర్ రూరల్ : విద్యార్థిని, విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో రాణించాలని ఎంపీపీ మోయిద్, మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ అన్నారు. బుధవారం స్థానిక ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన సీఎం కప్ విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. రెండు రోజులపాటు నిర్వహించిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు మెమోంటోలు అందజేశారు. విద్యార్థులు క్రీడల్లో ఆసక్తికరంగా పాల్గొని ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. ఆరోగ్యం సరిగా ఉన్నప్పుడే చదువులో రాణించగలుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజమౌళి, ఏర్వచింతల్ సర్పంచ్ గోపాల్, ఎస్ఐ శంకర్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి బృందం పరిశీలన



కాసిపేట : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జాతీయ స్థాయి బృందం బుధవారం పరిశీలించింది. ఆరోగ్య కేంద్రానికి జాతీయ స్థాయి గుర్తింపు కోసం వైద్యాధికారులు పరిశీలన చేశారు. జాతీయ స్థాయిలో ఎన్‌క్యూఏఎస్ గుర్తింపు కోసం వివరాలు నమోదు చేశారు. ఈ మేరకు ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న అన్ని సేవలను గుర్తించి తెలుసుకొని పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. రెండు రోజుల పాటు జాతీయ స్థాయి బృందం సభ్యులు డాక్టర్ మనోజ్ మిశ్ర, వైశాలి దత్తాత్రేయ పరిశీలించనున్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ స్థాయి బృందం సభ్యులతో జిల్లా వైద్యాధికారి సుబ్బారాయుడు, డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయపూర్ణిమ, వైద్యాధికారులు శివ, రవి కిరణ్, డీపీవో ప్రశాంతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

భారీగా రేషన్ బియ్యం పట్టివేత


- పట్టపగలు, ప్రధాన రహదారికి సమీపంలోనే అక్రమ దందా
- అధికారపార్టీ అండదండలే కారణమా?



కుప్పలుగా పడి ఉన్న రేషన్ బియ్యం సంచులు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్‌లో బుధవారం మధ్యాహ్నం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడిలో భారీగా రేషన్ బియ్యం పట్టుబడ్డాయి. స్థానిక బీఎస్ఎన్ఎల్ కార్యాలయం నుండి రైల్వే స్టేషన్‌కు వెళ్లే ప్రధాన రహదారి పక్కనే రేషన్ బియ్యం దందా కొనసాగుతుండడం ఇక్కడ గమనార్హం. రేషన్ బియ్యం దందా జరుగుతున్నట్లు అందిన సమాచారం మేరకు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి తారామణి ఆధ్వర్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడి చేశారు. ఆ సమయంలో రెండు వ్యాన్‌లలో బియ్యం లోడ్ చేసి ఉన్నాయి. ఒక వ్యాను (టీఎస్01యుబి4765)లో ప్రభుత్వం సరఫరా చేసే గన్నీ సంచులతోనే బియ్యం లోడ్ చేసి ఉండగా, మరో వ్యాన్ (ఏపీ01వై3200)లో ఇతర సంచులలో నింపి ఉన్న బియ్యం లోడ్ చేసి ఉన్నాయి. ఇవి కాకుండా అక్కడే మరో సుమారు వంద సంచులలో బియ్యం నింపి ఉన్నాయి. వీటన్నింటిని పరిశీలించిన అధికారులు అవి రేషన్ బియ్యంగా ధృవీకరించారు. తహసీల్దార్ మునావర్‌షరీఫ్‌తో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్‌లు శ్యాంలాల్, శ్రీనివాస్, రాజ్‌కుమార్‌లు పంచనామా చేపట్టారు. వ్యాన్ డ్రైవర్ కె రాజేశంతో పాటు అవ్వల్‌ను విచారించగా, తామే ఈ బియ్యాన్ని స్థానికంగా రూ. 14కు కొనుగోలు చేసి మహారాష్ట్రలోని వీరూర్‌లో రూ. 18కు విక్రయిస్తామని అధికారులు తెలిపారు. దీనితో అధికారులు వీరిద్దరిపై 6ఎ కేసు నమోదు చేశారు. పట్టుబడ్డ బియ్యం సుమారు 200 క్వింటాళ్ల వరకు ఉంటాయని, ఈ బియ్యాన్ని కాగజ్‌నగర్ ఎంఎల్ఎస్ పాయింట్‌కు తరలిస్తున్నట్లు డీసీఎస్ఓ తారామణి తెలిపారు. పట్టుబడ్డ రెండు వాహనాలను పోలీసుస్టేషన్‌కు తరలిస్తున్నట్లు ఆమె వివరించారు.



ప్రభుత్వ సంచులలోనే రవాణా అవుతున్న బియ్యం

పట్టపగలే అక్రమ దందా

కాగా పట్టపగలు, ప్రధాన రహదారికి ఆనుకొని గత కొన్నేళ్లుగా ఈ బియ్యం దందా కొనసాగుతున్నట్లుగా తెలుస్తోంది. రైల్వే స్టేషన్‌కు వెళ్లే ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న ఒక చిన్న పెంకుటింట్లో ఖాళీ సంచులు ఉన్నాయి. రేషన్ బియ్యాన్ని ఇక్కడికి తరలించి, ఆ సంచులలో ఉన్న బియ్యాన్ని ఇతర సంచులలో నింపి వీటిని మహారాష్ట్రకు తరలిస్తున్నట్లు తెలుసోంది. బుధవారం పట్టుబడ్డ బియ్యంలో ఒక వ్యాన్ నిండా ప్రభుత్వ సంచులతోనే బియ్యం లోడ్ చేసి ఉన్నాయి. దర్జాగా ప్రభుత్వ సంచులలోనే ఉన్న బియ్యాన్ని సరిహద్దు దాటించి సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. అధికార పార్టీ అండదండలు లేకుండా ఇంత పెద్ద మొత్తంలో రేషన్ బియ్యం దందా కొనసాగడం అనేది అసాధ్యమేననే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారపార్టీ ఒత్తిళ్లకు తలొగ్గిన రెవెన్యూ అధికారులు అక్రమార్కుల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఒకవేళ పట్టుబడ్డా వారిపై 6ఎ కేసులు నమోదు చేసి చేతులు దులుపుకోవడం తప్పితే ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవడం లేదు. బుధవారం పట్టుబడ్డ రేషన్ బియ్యం దందాలో పట్టుబడ్డ డ్రైవర్ రాజేశం చెప్పిన వాంగ్మూలం ఆధారంగానే రెవెన్యూ అధికారులు పంచనామా చేపట్టి అతనిపై 6ఎ కేసు నమోదు చేశారు. ఈ దందా వెనుక అసలు సూత్రధారులెవరనే విషయంలో మాత్రం విచారణ చేపట్టకపోవడం గమనార్హం.

క్రీడాకారులకు బహుమతులు అందజేత

నవతెలంగాణ - పెంచికల్‌పేట్



మండల కేంద్రంలో సీఎం కప్ టోర్నమెంట్ విజేతలకు తహసీల్దార్ సరిత, ఎంపీడీఓ గంగాసింగ్, ఎస్ఐ విజయ్ బుధవారం మెమోంటోలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని, క్రీడలతోనే మానసికోల్లాసం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో పోతపెల్లి సర్పంచ్ చంద్రమౌళి, ఎంపీటీసీ దూగుంట రాజన్న, వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీధర్, ఆర్ఐ సురేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

మానసికోల్లాసానికి క్రీడలు అవసరం

- అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి
- సీఎం కప్ మండల స్థాయి టోర్నీ ముగింపు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, శారీరక దారుఢ్యాన్ని పెంచుతాయని వేసవికాలంలో సెల్‌ఫోన్‌కు అంకితం కాకుండా చూస్తాయని జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మూడు రోజులుగా జరుగుతున్న సీఎం కప్ మండల స్థాయి పోటీల విజేతలకు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మల్లికార్జున్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహుమతుల ప్రదానోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. మండలంలో అనేక మంది క్రీడాకారులు వివిధ రకాల క్రీడలలో మంచి ప్రావీణ్యత కలిగి ఉన్నారని కితాబునిచ్చారు. క్రీడాకారుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీయడానికి ఇటువంటి టోర్నమెంట్‌లు పనిచేస్తాయన్నారు. గెలుపోటములను ఒకే రకంగా స్వీకరించాలని ఓడిన వారు భవిష్యత్తులో విజయం సాధించడానికి ప్రయత్నం చేయాలన్నారు. మండల స్థాయిలో ప్రతిభ చాటిన వారు జిల్లా స్థాయిలో మరింత శ్రమించి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారిని మణెమ్మ, ఎంపీడీవో శశికళ, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, ఎంపీఓ ప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

విజేతలు వీరే

మూడు రోజులపాటు జరిగిన పోటీల్లో భాగంగా పురుషుల కబడ్డీలో వావుదాం ప్రథమ బహుమతి సాధించగా మోతుగూడ ద్వితీయ బహుమతి సాధించింది. మహిళా విభాగంలో ఆసిఫాబాద్ ప్రథమ, బూరుగుడ ద్వితీయ బహుమతి పొందారు. ఖోఖో పురుషుల విభాగంలో వావుదాం, మహిళల విభాగంలో ఆసిఫాబాద్ ప్రథమ బహుమతులు సాధించగా, రెండు విభాగాల్లో బూరుగూడ ద్వితీయ బహుమతి సాధించింది. వాలీబాల్ పోటీల్లో ప్రథమ బహుమతి దాంపూర్, ద్వితీయ బహుమతి ఆసిఫాబాద్ సాధించింది. అథ్లెటిక్స్‌లో భాగంగా నిర్వహించిన పరుగుపందెంలో 12 మంది బహుమతులు సాధించగా వారందరికీ బహుమతి ప్రదానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

క్రమబద్ధీకరణ చేసుకోకుంటే స్థలాల ఆక్రమణ

- తహసీల్దార్ మునావర్ షరీఫ్
- సారసాల గ్రామంలో ఆక్రమణల తొలగింపుకు యత్నం



నవతెలంగాణ-కాగజ్‌నగర్

భూముల క్రమబద్ధీకరణ చేసుకోని పక్షంలో ఆ స్థలాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని తహసీల్దార్ మునావర్ షరీఫ్ స్పష్టం చేశారు. మండలంలోని కోసిని, సారసాల గ్రామంలో భూముల క్రమబద్ధీరణ కోసం దరఖాస్తు చేసుకొని ఇప్పటి వరకు ఫీజు చెల్లించలేదు. కోసిని గ్రామంలో ఇద్దరు, సారసాల గ్రామంలో నలుగురు ఉండడంతో వీరికి రెవెన్యూ అధికారులు ఇప్పటికే పలు సార్లు నోటీసులు జారీ చేశారు. అయినా వారు ఫీజు చెల్లించలేదు. దీనితో బుధవారం రెవెన్యూ అధికారులు సారసాల గ్రామానికి వెళ్లి సదరు ఇళ్ల ముందున్న దడులను జేసీబీతో తొలగించారు. సదరు ఇళ్ల యాజమానులు ఫీజు చెల్లించకుండా గత ఐదు నెలలుగా తాత్సారం చేస్తున్నారని, ఉన్నతాధికారుల ఆదేశం మేరకు బుధవారం ఇళ్ల ముందున్న దడులను తొలగించినట్లు ఈ సందర్భంగా తహసీల్దార్ మునావర్ షరీఫ్ తెలిపారు. భుముల విలువను బట్టి ప్రభుత్వం ఫీజు నిర్ణయించిందని, ఈ ఫీజును మూడు దఫాలుగా చెల్లించే అవకాశమున్నా ఇప్పటి వరకు చెల్లించని కారణంగా ఈ తొలగింపు ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. తాము త్వరలోనే క్రమబద్ధీకరణ ఫీజు చెల్లిస్తామని ఇళ్ల యాజమానులు తెలుపడంతో తొలగింపు ఆపినట్లు తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కలీల్ పాల్గొన్నారు.

వేతనాలు పెంచకుంటే ఉద్యమం తీవ్రతరం



నవతెలంగాణ-కాగజ్‌నగర్

రాష్ట్రవ్యాప్తంగా ఈఎస్ఐ ఆసుపత్రులు, డిస్పెన్సరీలలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ నర్సింగ్, ఇతర సిబ్బందికి ప్రభుత్వ ఆసుపత్రులలో పెంచిన విధంగా వేతనాలు పెంచాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగె ఉపేందర్ అన్నారు. ఈఎస్ఐ ఆసుపత్రి ఔట్‌సోర్సింగ్ బుధవారం నుండి చేపడుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా కాగజ్‌నగర్ ఈఎస్ఐ ఆసుపత్రి ముందు సిబ్బంది సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ చాలీ చాలని వేతనాలతో సిబ్బంది సతమతమవుతున్నారని, కరోనా సమయంలో తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా రెడ్ జోన్‌లోకి వెళ్లి మరీ విధులు నిర్వర్తించారని అన్నారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం వీరిని శ్రమదోపిడీకి గురి చేస్తోందని అన్నారు. జీఓ నెంబర్ 63 ప్రకారం కనీస వేతనం రూ. 32,686 ఇవ్వాలనీ, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గసభ్యులు రహీం, నాయకులు రొడ్డ శ్రీనివాస్, నరేష్, సునీత, నిర్మల, లలిత, విజయకుమార్, భారతి, జమున పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్
2
గురువారం 18 మే 2023

గర్భిణులు, బాలింతలకు అవగాహన



నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని తాడిహత్నూర్ సబ్ సెంటర్‌లో బుధవారం హెల్త్ సూపర్వైజర్ చరణ్‌దాస్ గర్భిణులు, బాలింతలకు వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించారు. న్యూట్రిషన్ డే సందర్భంగా గర్భిణులు, బాలింతలకు వ్యాక్సిన్‌పై అపోహలు వద్దని నెలనెల వైద్యుల సలహా మేరకు ప్రతి గర్భిణీ, బాలింత వాక్సిన్ తీసుకోవాలని తెలిపారు. రోజురోజుకు ఎండలు ఎక్కువవుతున్నందున వడదెబ్బ తగలకుండా జాగ్రత్తల గురించి చెప్పారు. కార్యక్రమంలో ఏఎన్ఎం చౌహాన్ సింధు, హెచ్‌వి చౌహాన్ కైలాష్, ఆశా కార్యకర్తలు అనిత, రాథోడ్ శ్రీలత, చోలే సంగీత, బొజ్జుబాయి పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం



నవతెలంగాణ-కడెం

మండలంలోని గంగాపూర్ గ్రామంలో బుధవారం కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ శాంతచంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కంటి వెలుగు పథకాన్ని గంగాపూర్‌తో పాటు పరిసర ప్రాంతాల వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కడెం ప్రభుత్వాస్పత్రి సూపర్వైజర్ గోపాల్, కంటి వెలుగు సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

క్రీడాకారులను వెలికి తీసేందుకు సీఎం కప్ పోటీలు

నవతెలంగాణ-బజార్‌హత్నూర్

క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని జెడ్పిటిసి మల్లెపూల నర్సయ్య, ఎంపీపీ అజాడే జయశ్రీ అన్నారు. మండలంలోని జాతర్ల గ్రామంలో మూడు రోజులుగా కొనసాగుతున్న సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను బుధవారం అట్టహాసంగా ముగిశాయి. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మల్లెపూల నర్సయ్య, ఎంపిడివో చౌహాన్ రాధ మాట్లాడుతూ ఒకప్పుడు క్రీడలవైపు వెళ్లే పిల్లలను చూసి వారి తల్లిదండ్రులు కొంత భయాందోళనకు గురయ్యేవారని, కాని ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం మంచి ప్రోత్సహాన్ని అందిస్తోందని తెలిపారు. క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలలో 2శాతం రిజర్వేషన్ కల్పిస్తుందన్నారు. బాక్సింగ్‌లో ప్రపంచస్థాయి ప్రతిభను కనబరిచిన తెలంగాణ క్రీడాకారిణి నిఖత్ జరీన్‌కు రెండు కోట్ల రూపాయాలను, బంజారాహిల్స్‌లో నివాస స్థలాన్ని ప్రభుత్వం అందించిందని తెలిపారు. క్రీడారంగాల్లో ప్రపంచ స్థాయిలో ప్రతిభ కనబరిచిన పివి. సింధు, సానియామీర్జా, సైనానేహాల్ వంటి క్రీడాకారుల స్ఫూర్తితో అనుకున్న గమ్యస్థానాలను అధిరోహించాలని పేర్కొన్నారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన జట్లకు అమౌంటుతో పాటు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆత్రం లక్ష్మీ, ఉపసర్పచ్ అందె సుజాత, ఎంపిటిసి పెందూర్ ఈశ్వర్, గజానంద్, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిఓ మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

నార్నూర్ : యువత క్రీడలతో పాటు చదువులోనూ రాణించాలని ఎంపిపి కనక మోతుబాయి అన్నారు. బుధవారం మండలంలోని ఏకలవ్య గురుకుల పాఠశాల మైదానంలో సిఎం కప్ వాలీబాల్, ఖోఖో పోటీలలో గెలుపొందిన వారికి షీల్డ్, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువతకు మండల స్థాయి నుంచి జిల్లా రాష్ట్ర స్థాయి పోటీలో ఆడేందుకు మంచి అవకాశమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా పోటీలు నిర్వహిస్తోందన్నారు. ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంత క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ గజానంద్ నాయక్, పిఎసిఎస్ ఇన్‌చార్జి చైర్మన్ సురేష్ ఆడే, ఎంపీడీఓ కావల రమేష్, తహసీల్దార్ ఆర్కా మోతీరాం, ఎంపల్లి, బాబేఝరి సర్పంచులు రాథోడ్ గోవింద్, కైలేశ్వరి సాగర్, సూపరింటెండెంట్ గంగాసింగ్, పీడీ విశ్వనాథ్, పీఈటీలు పాల్గొన్నారు.

బాసర : గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులను వెలికి తీసేందుకు సీఎం కప్ పోటీలను నిర్వహించినట్లు తాహసీల్దార్ నారాయణ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడు రోజులుగా నిర్వహించిన సీఎం కప్ పోటీలలో ఆయా క్రీడాంశాలలో విజేతలుగా నిలిచిన వారికి బుధవారం తహశీల్దార్, ఎంపీడీవో నాగనాథ్ బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గోవిందరాజు, పిఈటి పుష్పలత, క్రీడాకారులు పాల్గొన్నారు

తాంసి : గ్రామీణ ప్రాంతాల్లోని యువకులకు రెండు రోజులుగా తాంసి, భీంపూర్ మండల కేంద్రాల్లో సీఎం కప్ క్రీడలు నిర్వహించారు. బుధవారం క్రీడల్లో నైపుణ్యం కనబరిచిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. భీంపూర్ మండలంలో కబడ్డీలో అందర్‌బంద్ ప్రథమ, బెల్సార్ రాంపూర్ ద్వితీయ, వాలీబాల్‌లో టేకిడి రాంపూర్ ప్రథమ, ద్వితీయ కరవ్వాడి, తాంసి మండలంలో కబడ్డీలో పొన్నారి, వాలీబాల్‌లో బండల్‌నాగపూర్ గ్రామ యువకులు విజేతలుగా నిలిచారు. వీరికి ఎంపిడిఓలు, జెడ్పిటిసి, సర్పంచ్ బహుమతులను అందజేశారు.

బోథ్ : గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్క విద్యార్థి ఆటల్లో ముందుండాలని ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ పాఠశాలలో తలపెట్టిన సీఎం కప్ ఆటల పోటీలు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ సీఎం కప్ ఆటల పోటీలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునే విధంగా ప్రభుత్వం ఆటలు ఆడిస్తోందన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలలో మండల కేంద్రంతో పాటు సాకెర గ్రామానికి చెందిన విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సురేందర్ యాదవ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు బండారు శ్రీధర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కదం ప్రసాద్, ఎంపీడీవో లక్ష్మణ్, ఎంపీఓ జీవన్‌రెడ్డి, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.



బజార్‌హత్నూర్‌లో...



నార్నూర్‌లో...



తాంసిలో...



బోథ్‌లో...

కొత్త చెరువులో మొసలి కలకలం



నవతెలంగాణ-దిలావర్‌పూర్

మండల కేంద్రంలోని కొత్త చెరువులో మొసలి కల్పించడం కలకలం రేపుతోంది. దిలావర్‌పూర్ గ్రామానికి చెందిన మేకల కాపరి చిన్నబోయిన శ్రీధర్ తప్పిపోయిన మేకల కోసం బుధవారం కొత్తచెరువు పరిసర ప్రాంతాలలో వెతుక్కుంటూ వెళ్లాడు. చెరువు అవతలి ఒడ్డున వేసవి తాపానికి సేద తీరుతున్న మొసలి కనిపించింది. వెంటనే తన ఫోన్‌లో వీడియో చిత్రీకరించాడు. వీడియో గ్రామ వాట్సాప్ గ్రూపులో పంపించడంతో చూసిన చుట్టుపక్కల పంట పొలాల రైతులు భయాందోళనలకు గురవుతున్నారు. దీనిపై తహసీల్దార్ కరీంను వివరణ కోరగా వెంటనే ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారికి సమాచారం అందిస్తామని తెలిపారు.

మురుగు కాలువలు శుభ్ర పర్చాలి



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

గ్రామ పంచాయతీలో పేరుకుపోయిన మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్ర పర్చాలని జిల్లా పంచాయత్ అధికారి శ్రీనివాస్ సర్పంచ్‌ను ఆదేశించారు. బుధవారం మేజర్ పంచాయతీ ఇంద్రవెల్లిని సందర్శించారు. పలు రికార్డులను పరిశీలించారు. పల్లె ప్రగతి పనులపై గ్రామ సభలో పాల్గొన్నారు. అనంతరం ప్రబుద్ధనగర్, సన్‌సైన్ పాఠశాల ప్రాంతంలో డ్రైనేజీ పూడికతీత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ ఆదేశాల మేర 17 నుంచి 23 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దానిలో భాగంగా సర్పంచులు ప్రతి పంచాయతీలో మురికి కాలువలు శుభ్రపరచాలన్నారు. ఎక్కడ కూడా చెత్తాచెదారం లేకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. ఆయన వెంట సర్పంచ్ కొరెంగ గాంధారి సుంకట్‌రావ్, ఈవో సంజీవ్‌రావ్, ఎంపిఓ సంతోష్ ఉన్నారు.

పేదలకు వరం కళ్యాణలక్ష్మీ పథకం



నవతెలంగాణ-బాసర

పేదలకు కల్యాణలక్ష్మి పథకం వరం లాంటిదని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో లబ్దిదారులకు కళ్యాణ్‌లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కెసిఆర్ ప్రభుత్వం పథకాలను ప్రవేశపెట్టిందని, ఆసరా పింఛన్, రైతుబంధు, రైతుబీమా, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ సునీత విశ్వనాథ్ పటేల్, వైస్ ఎంపిపి నర్సింగ్‌రావు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ రామారావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొర్వా శ్యామ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుధాకర్‌రావు, అమృత్ పటేల్, దేవేందర్, జిడ్డు మల్లయ్య, లాల్‌మియా పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ



నవతెలంగాణ-ఉట్నూర్

మండలంలోని వేణునగర్ కాలనీకి చెందిన ఉపాధి కూలీలకు నియోజకవర్గ నాయకుడు, ఎన్ఆర్ఐ భూక్యా జాన్సన్‌నాయక్ సహకారంతో మజ్జిగ ప్యాకెట్లను జాన్సన్ నాయక్ యువసేన సభ్యులు అందించారు. ఈ సందర్భంగా యువసేన సభ్యులు రవి, అనుదిప్, సోనేరావ్, సాజిద్, సురేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో నిరంతరం అన్ని వర్గాల ప్రజల సేవకు జాన్సన్ నాయక్ కృషి చేస్తున్నారన్నారు. సీఎం కేసిఆర్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తున్నారన్నారు. అదే విధంగా మండలంలోని లింగోజీతండా గ్రామపంచాయతీ రాంపూర్ గ్రామానికి చెందిన బండారి రాజేంద్రప్రసాద్ ప్రమాదానికి గురి కాగా విషయం తెలుసుకున్న జాన్సన్ నాయక్ యువసేన సభ్యులు బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో జాన్సన్ నాయక్ యువసేన సభ్యులు సోనేరావు, శ్రీకాంత్, గిరి, ప్రసాద్, సాయి, కోటేశ్ పాల్గొన్నారు.

బాసరలో మంత్రి కేటీఆర్ కుమారుడి పూజలు

నవతెలంగాణ-బాసర

సరస్వతి దేవి అమ్మవారిని బుధవారం ముఖ్యమంత్రి కేసీఆర్ మనవడు, మంత్రి కేటీఆర్ కుమారుడు హిమాన్షురావు దర్శించుకుని పూజలు చేశారు. ఆలయంలోని ప్రత్యేక అక్షరాభ్యాస మండపంలో హిమాన్షురావుతో ఆలయ అర్చకులు ప్రత్యేక కుంకుమార్చన పూజలు జరిపించి హారతి నిచ్చి ఆశీర్వదించారు. శాలువాతో సత్కరించి అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఆయన వెంట ఉన్నారు. అంతకుముందు గోదావరి నది వద్ద ఎమ్మెల్యే స్వాగతం పలికి బైక్ ర్యాలీ ద్వారా బాసర ఆలయానికి వచ్చారు.

కన్నుగుట్టలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-బోథ్

మండలంలోని కన్నుగుట్ట గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని బుధవారం గ్రామ రైతులు జిల్లా స్వరాజ్య వేదిక అధ్యక్షుడు సంగెపు బొర్రన్న ఆధ్వర్యంలో పీఏసీఎస్ భూషణ్‌కు వినతి పత్రం అందించారు. కన్నుగుట్ట, కిష్టాపూర్, బోథ్ గ్రామాల్లో దాదాపు 35000 క్వింటాళ్ల దిగుబడి రావడంతో ప్రతి రైతు మండల కొనుగోలు కేంద్రానికి తీసుకొస్తే ట్రాక్టర్‌కు రూ.2000 అదనపు భారం పడుతుందన్నారు. సమస్యలను దృష్టిలో ఉంచుకొని కన్నుగుట్ట గ్రామంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు.

రైతులు భూసార పరీక్షలు చేసుకోవాలి



నవతెలంగాణ-నేరడిగొండ

రైతులు భూసార పరీక్షలు చేసుకోవాలని వ్యవసాయ సహాయ సంచాలకులు జి.శ్రీధర్ స్వామి అన్నారు. మండలంలోని తేజాపూర్ గ్రామంలో బుధవారం రైతులకు పలు సూచనలు చేశారు. రైతులు లోతైన వేసవి దక్కులు చేసుకోవాలన్నారు. భూసార పరీక్షల ద్వారా రైతులు అవసరమైన ఎరువులు మాత్రమే వేసుకోవడం జరుగుతుందన్నారు. రైతుకు పెట్టుబడి తగ్గడమే కాకుండా భూసారం రక్షించబడుతుందన్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ రైతుకలు తమ క్లస్టర్ ద్వారా మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్ష కేంద్రాలకు పంపించాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓ స్వర్ణలత, రైతులు జగదీశ్వర్‌రెడ్డి, గంగారెడ్డి, లింగారెడ్డి పాల్గొన్నారు.

29న మాదిగ సంక్షేమ సంఘ భవనానికి భూమిపూజ



నవతెలంగాణ-తలమడుగు

మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 29న జరగబోయే సంఘ భవనం భూమి పూజ కార్యక్రమనికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను బుధవారం నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా మాదిగ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ జిల్లా మాదిగల చిరకాల స్వప్నమైన మాదిగ సంక్షేమ సంఘం భూమి పూజ కార్యక్రమానికి యావత్ జిల్లా మాదిగ ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. మాదిగల ఐక్యత చాటి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మల్యాల మనోజ్, బిక్కి గంగాధర్, మండల అధ్యక్షుడు ప్రేమేందర్, జువ్వాక నర్సింగ్, సుద్దాల శివ కుమార్, ప్రసాద్, గోపి, సంతోష్, ప్రశాంత్, స్వామి, ఆశన్న, గంగన్న పాల్గొన్నారు.

అర్హులైన గిరిజనులకు లబ్ది చేకూర్చేలా కృషి

- జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు అనంత నాయక్



నవతెలంగాణ-ఉట్నూర్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అర్హులైన గిరిజనులకు లబ్ది చేకూర్చేలా తన వంతుగా కృషి చేస్తానని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు అనంత నాయక్ స్పష్టం చేశారు. జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం మండలంలోని సాలెవాడ, లక్కెటిపేట గ్రామాల్లో పర్యటించారు. గిరిజనులు వారి సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. గ్రామాల్లో కనీస సౌకర్యాలపై ఆరా తీసి పరిశీలించారు. ముఖ్యంగా విద్య, వైద్యం, రోడ్లు, కరెంట్, తాగునీరు ఇతరాత్ర వాటిపై గ్రామస్తులతో సమావేశమై చర్చించారు. గ్రామంలోని దేవతలకు పూజలు చేశారు. అక్కడి నుంచి స్థానిక కేబీ ప్రాంగణంలోని క్రీడా ఉన్నత గిరిజన పాఠశాలను సందర్శించారు. గిరిజన క్రీడాకారుల సమ్మర్ క్రీడా పోటీలను పరిశీలించారు. గిరిజన విద్యార్థులతో మాట్లాడారు. గిరిజన విద్యార్థులకు అందుతున్న విద్యపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. గిరిజన విద్య కోసం కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, మంచిగా చదువుకుంటూ క్రీడల్లో రాణించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పీఎమ్మార్సీలోని సమావేశ మందిరంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, గిరిజన సంఘాల ప్రజాప్రతినిధులు, నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంత నాయక్‌ను ఐటీడీఏ పీఓ వరుణ్‌రెడ్డితో పాటు మహిళా రాష్ట్ర కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరిబాయి స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యుడు అనంత నాయక్ మాట్లాడుతూ జిల్లాలోని గిరిజనుల జీవన స్థితిగతులను తెలుసుకునేందుకు ఇక్కడికి వచ్చానన్నారు. గిరిజనులు అభివృద్ధి చెందారని అనుకున్నానని కాని ఇక్కడ పర్యటనలో తన ఆలోచనలకు భిన్నంగా ఉందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాల్లో లబ్దిపొందడంలో అన్ని అర్హతలు ఉండి రాకపోతే అలాంటి సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రధానంగా పీవీటీజీలకు ప్రత్యేక నిధులు కేటాయించి వారి జీవన స్థితిగతులను మెరుగు పరచాలని, అలాగే ఏజెన్సీ ప్రాంతంలో ఏజెన్సీ డీఎస్సీని నిర్వహించి, పీవీటీజీ రైతులకు వ్యవసాయానికి ఉపయోగపడే బోర్లు, బావులు తదితర సాంకేతిక పరికరాలు కేంద్ర ప్రభుత్వం ద్వారా కల్పించాలని, ఆదివాసీ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఏజెన్సీ ప్రాంతాల్లో వైద్య సౌకర్యాలు కల్పించి ఆదివాసీ మహిళలను కాపాడాలని ఈశ్వరిబాయి ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై గిరిజన సంఘాల నాయకులు అనంత నాయక్ దృష్టికి వినతి పత్రాల రూపంలో తీసుకెళ్లారు. స్పందించిన ఆయన సమస్యలను పరిష్కరించేందుకు తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఐటీడీఏ డీడీ దిలీప్ కుమార్, పీవీటీజీ ఏపీవో ఆత్రం భాస్కర్, ఐటీడీఏ డైరెక్టర్‌లు భూమన్న, బాపురావ్, మాంతయ్య, వివిధ గిరిజన, ఆదివాసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



తపస్ ఆధ్వర్యంలో 10 జిపిఏ విద్యార్థులకు సన్మానం

నవతెలంగాణ- ఆదిలాబాద్‌టౌన్

ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో జెడ్పిఎస్ఎస్ కప్పర్ల పాఠశాల, జెడ్పిఎస్ఎస్ పొచ్చెర పాఠశాల నుండి 10 జిపిఏ సాధించిన కేమ కరణ్, గాడిచర్ల రోషినిని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ పక్షాన బుధవారం జిల్లా కేంద్రంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి వలభోజు గోపిక్రిష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి 10 జిపిఏ సాధించిన విద్యార్థులకు, ఉపాధ్యాయ బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మంచి లక్ష్యంతో ముందుకెళ్లి జీవితంలో అత్యున్నత స్థాయికి ఎదిగి చదువుకున్న పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వలభోజు గోపికృష్ణ, సహ అధ్యక్షులు అల్లూరి మనోజ్‌రెడ్డి, కొముర యాదవ్ రావు, ఉపాధ్యక్షులు మెట్పల్లి గోపాలకృష్ణ, సింగిడి వెంకట్రాంరెడ్డి, రాజ్‌కుమార్, మోడల్ స్కూల్ కన్వీనర్ బోయర్ రాజశేఖర్ పాల్గొన్నారు.



చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-లక్ష్మణచాంద

చిరు ధాన్యాల ప్రాముఖ్యత గురించి వివరిస్తూ బుధవారం మండల కేంద్రంలోని ఐకెపి భవనంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చిరు ధాన్యాల వంటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో లక్ష్మణచాంద సెక్టార్ నుండి పొట్టపెల్లి-కే గ్రామానికి కొర్రలతో చేసిన వంటకానికి మొదటి బహుమతి వచ్చిందని సూపర్వైజర్ భాగ్యవతి తెలిపారు. వడ్యాల సెక్టార్ నుండి బోరిగాం గ్రామానికి రాగులు, మినుములుతో చేసిన వంటకానికి మొదటి బహుమతి అందజేశారు. చిరు ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఆమె తెలిపారు. చిరు ధాన్యాలతో షుగర్, బిపి లాంటి వ్యాధులను అదుపులో ఉంచుకోవచ్చని డీసీసీబీ వైస్ చైర్మన్ ఎర్ర రఘునందన్‌రెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆహారంలో చిరు ధాన్యాలకు ప్రాధాన్యత ఇవ్వాలని జెడ్పీటీసీ ఓస రాజేశ్వర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తాహసీల్దార్ కవితరెడ్డి, ఎంపీడీవో మోహన్, స్పెషల్ ఆఫీసర్ శ్యామ్‌రావ్ రాథోడ్, ఎపిఒ వాణిశ్రీ, మండల అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

నవతెలంగాణ-కౌటాల



మండలకేంద్రంలో ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో బుధవారం జీపీ కార్మికులతో కలిసి ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. మండలకేంద్రంలోని బస్టాండు నుండి మార్కెట్ ఏరియా వరకు, పోలీస్‌స్టేషన్‌లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నస్రుల్లాఖాన్, ఎస్సై ప్రవీన్‌కుమార్, ఉప సర్పంచ్ పసునూరి తిరుపతి, ఎంపీఓ మౌనిక, కార్యదర్శి సాయికృష్ణ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి మాజీ ఉప సర్పంచ్ విరాళం

నవతెలంగాణ-మందమర్రి



మండలంలోని శంకరపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ ఆలయానికి చిర్రకుంట గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ ఎనగందుల సత్యనారాయణ రూ.25016 విరాళంగా ఆలయ కమిటీకి అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా సత్యనారాయణ సామాజిక సేవలు అందిస్తూ ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. నిరుపేదల వైద్యం కోసం అనేక సార్లు తనవంతు సాయం చేశారు. పేదలకు సహాయం చేయడమే లక్ష్యంగా అలాగే గ్రామంలో నిర్మిస్తున్న ఆలయానికి భారీ విరాళం ప్రకటించిన నేపథ్యంలో గ్రామ పెద్దలు ప్రజలు సత్యనారాయణని అభినందించారు.

ఉపాధి హామీని వినియోగించుకోవాలి



నవతెలంగాణ-తాండూర్

నైపుణ్యతలేని కూలీలు ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకొని లబ్ది పొందేలా క్షేత్రస్థాయి అధికారులు కృషి చేయాలని ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ సూచించారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఉపాధి హామి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో హాజరయ్యే ఉపాధి హామీ కూలీల సంఖ్య వందకు తగ్గకుండా హాజరయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. డిమాండ్ తీసుకున్న ప్రకారం కూలీలు హాజరయ్యే విధంగా రెండింటి మధ్య తేడా లేకుండా చూడాలని అధికారులను కోరారు. కూలీల దినసరి వేతనం నిర్ణీత వేతనం కంటే తగ్గకుండా పనులు కల్పించి ప్రోత్సహించాలన్నారు. గ్రామ పంచాయతీలోని సింగిల్ పిట్‌తో ఉన్న మరుగుదొడ్లు ట్విన్ పిట్ లోకి మర్చి సెప్టిక్ ట్యాంక్ ఉన్న వాటికి ఇంకుడుగుంత నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 23వ తేదీ వరకు నిర్వహించు పారిశుధ్య కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు. నర్సరీల నిర్వహణ క్రమం తప్పకుండా చూసుకోవాలని హరిత హారం లో నాటవలసిన మొక్కలకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కోరారు. సమావేశం లో ఎంపీఓ సత్యనారాయణ, ఏపీఓ నందకుమార్, ఈసీ సత్యనారాయణ, టెక్నికల్ అసిస్టెంట్ లక్ష్మీ, రమేష్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

కోల్ కట్టర్‌ల సంక్షేమాన్ని విస్మరిస్తున్న యాజమాన్యం

నవతెలంగాణ-నస్పూర్

వ్యక్తిగత రక్షణ కోసం హెల్మెట్ సేఫ్టీ జాకెట్ అంటూ ఊదరకొడుతు రక్షణ సూత్రాలు చెప్పే సింగరేణి యాజమాన్యం కోల్ కట్టర్‌ల సంక్షేమాన్ని విస్మరిస్తోందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) శ్రీరాంపూర్ ఏరియా బ్రాంచ్ అధ్యక్షులు మిడివెళ్లి శంకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఆర్పీ-1, ఎస్ఆర్పీ-3 గనులకు సంబంధించిన మ్యాగ్జిన్ గనులకు దూరంగా ఉందని, దానిని గనుల దగ్గరకు మార్చాలని ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోవడంలేదని అన్నారు. అంతేకాకుండా మ్యాగ్జైన్ వెళ్లే దారిలో సరైన లైటింగ్ లేదని, చుట్టుపక్కల ప్రాంతాల కోళ్లు, మేకల వ్యర్థాలను పారవేయడం వలన దుర్వాసన వస్తుందని ఆరోపించారు.

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రీన్ ర్యాలీ



నవ తెలంగాణ-మందమర్రి

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సింగరేణి ఆధ్వర్యంలో బుధవారం ఎంవీటీసీ-జీవీటీసీ కార్యాలయం నుంచి కేకే-5 బంగ్లా ఏరియా వరకు అధికారులు కార్మికులు యూనియన్ నాయకులు ప్లాకార్డులతో గ్రీన్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం ఎంవీటీసీ కార్యాలయంలో మొక్కలు నాటారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మందమర్రి ఏరియా జీఎం జి.మోహన్‌రెడ్డి మాట్లాడుతూ జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఆదేశానుసారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం ఏ.రాజేశ్వర్‌రెడ్డి, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం.రవీందర్, ఏరియా ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ పి.ప్రభాకర్, ఎంవీటీసీ మేనేజర్ ఎస్.శంకర్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యామ్ సుందర్, ఎంవీటీసీ ట్రైనింగ్ ఇన్స్‌పెక్టర్ అశోక్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన పాలిసెట్ ప్రవేశ పరీక్ష



నవతెలంగాణ-నస్పూర్

మంచిర్యాల, నస్పూర్‌లో నిర్వహించిన పాలీసెట్-2023 ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని పాలీసెట్ జిల్లా కోఆర్డినేటర్, సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తెలిపారు. మొత్తం 2232 మంది అభ్యర్థులకు గాను 2119 మంది హాజరయ్యారని, 113 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. అందులో 1263 బాలురు, 856 బాలికలు హాజరైనట్లు పేర్కొన్నారు. ఈ పరీక్ష నిర్వహణకు సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం కప్ క్రీడా పోటీల ఏర్పాట్ల పరిశీలిన



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

పట్టణంలో స్థానిక ఠాగూర్ స్టేడియంలో నిర్వహించనున్న సీఎం కప్ క్రీడా పోటీలకు సంబంధించిన ఏర్పాట్లను బుధవారం మందమర్రి జీఎం మనోహర్‌రెడ్డి బృందం పరిశీలించారు. పోటీలను ఈనెల 22వ తేది నుండి 24 వరకు మూడు రోజుల పాటు ఈ పోటీలు నిర్వహించబడుతాయని తెలిపారు. పరిశీలించిన వారిలో పట్టణ ఇన్‌ఛార్జి గాండ్ల సమ్మయ్య, కౌన్సిలర్లు రెవెల్లి ఓదెలు, సింగరేణి అధికారులు ఉన్నారు.

వీఓఏలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

నవతెలంగాణ-చింతలమానేపల్లి

వీఓఏలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా నాయకుడు వెలిశాల కృష్ణమాచారి అన్నారు. ఐకేపీ వీఓఏ నిరవధిక సమ్మెలో బాగంగా 31వ రోజు బుధవారం ఐకేపీ భవనం ఎదుట కొనసాగుతున్న వీఓఏల సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, వారికి కనీస వేతనం రూ.26000 ఇచ్చేంతవరకు వీఓఏలకు సీఐటీయూ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. ప్రభుత్వం దిగివచ్చి తమ న్యాయమైన డిమాండ్స్ నెరవేర్చాలని లేని పక్షంలో రానున్న ఎన్నికల్లో కర్ణాటక తరహా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అదే విధంగా ఐకేపీ మండల అధ్యక్షులు తోరే నారాయణ, గౌరవ అధ్యక్షులు కొండు స్వప్న, సహాయక కార్యదర్శి కెడేకర్ మధుకర్, ప్రధాన కార్యదర్శి దుర్గం ఏమ్మాజి, కోశాధికారి నక్క మహేష్, వీఓఏలు వేముల వాడ బాపు, జ్ఞానేశ్వర్, అద్దాల మల్లయ్య చంద్రి రజిత, శ్రీలత గోమసే పున్నాజి పాల్గొన్నారు.





తాండూర్ : ఐకేపీ వీఓఏల న్యాయమైన డిమాండ్ల సాధనకు చేపట్టిన సమ్మె చేపట్టి నెల గడుస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఐకెపి వివోఏలు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేస్తున్న సమ్మె నేటితో నెల రోజులకు చేరుకున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో వీఓఏలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం సమ్మె శిబిరం ఎదుట వంటావార్పు చేసిన నిరసన తెలపారు. తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, నెలసరి వేతనం రూ.26వేలు చెల్లించాలని, ప్రభుత్వ బీమా సౌకర్యం కల్పించాలని, అర్హులైన వారికి ప్రమోషన్లు ఇవ్వాలని వీఓఏలు సమ్మె చేస్తున్నామనారు. మహిళా సాధికారతకు కృషి చేస్తూ స్వయం సహాయక సంఘాల పురోగతికి పాటుపడుతున్న తమపట్ల ప్రభుత్వం నిర్లక్ష వైకరి ప్రదర్శిస్తోందన్నారు.

జనగామలో గడప గడపకు కాంగ్రెస్

నవతెలంగాణ-కోటపల్లి



హత్ సే హత్ జోడో కార్యక్రమంలో భాగంగా చెన్నూర్ నియోజక వర్గ పీసీసీ సభ్యుడు నూకల రమేష్ బుధవారం మండలంలోని జనగామ గ్రామంలో గడపగడపకు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రజల యొక్క సమస్యలను తెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క మాటను నిలబెట్టుకోలేదని అన్నారు. ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పిన కేసీఆర్ ఉన్న ఉద్యోగాలను తీసివేసే పరిస్థితికి దిగజారిందని అన్నారు. ఉద్యోగాలు చేసే వారికి సకాలంలో జీతాలు ఇచ్చే స్థితిలో కూడా తెలంగాణ ప్రభుత్వం లేదంటే ఎంతటి దుర్మార్గమైన పాలనలో ఉన్నాము అర్థం చేసుకోవాలని అన్నారు. నిత్యవసర సరుకులను పెంచడంలో బీజేపీ ప్రభుత్వానికి బీఆర్ఎస్ ప్రభుత్వం సహకరిస్తూ ఏమీ తెలవనట్టుగా రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని లోటు బడ్జెట్ లోకి తీసుకుపోయిన ఘనత కేసీఆర్‌కే చెల్లుతుందని అన్నారు. కాళేశ్వరం బ్యాక్ వాటర్ వల్ల నది పరివాహక ప్రాంత భూములన్ని జలమయమై పంట నష్టం వాటిల్లిన ఇప్పటివరకు ఒక్క రైతుకు కూడా పంట నష్టపరిహారాన్ని ఇవ్వలేదని అన్నారు. పక్క రాష్ట్రమైన మహారాష్ట్ర పంట నష్టపరిహారం ఇస్తానని అక్కడి ప్రభుత్వం హామీ ఇచ్చినప్పుడు మన రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పట్ల ఎందుకు సోయి రావట్లేదని అన్నారు. కాళేశ్వరం బ్యాక్ వాటర్ వల్ల నష్టపోయిన రైతులు అప్పుల బాధలు భరించలేక పల్లెలు వదిలి పట్టణాలకు పని కోసం వలస వెళుతున్నారని అన్నారు భూమి ఉండి కూడా పంటలు పండలేని స్థితిలోకి కాళేశ్వరం ప్రాజెక్టు రైతులను తీసుకువెళ్లిందని అన్నారు. తెలంగాణలో అభివృద్ధి అంటే చిన్నచిన్న రోడ్లు వేయడం కాదని లైటింగ్ సిస్టం పెట్టడం కాదని ప్రజల యొక్క ఆర్థిక పరిస్థితులను మెరుగుపరిచి రైతుల ఆదాయాన్ని పెంచడం అని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులు బ్యాంకుల దగ్గర తీసుకున్న రూ.రెండు లక్షల రుణాన్ని ఒకే విడతలో మాఫీ చేసి రైతులను ఆదుకుంటామని అన్నారు. ప్రతి సంవత్సరం ఉద్యోగ క్యాలెండర్‌ను నియమించి ఉద్యోగాలను కల్పిస్తామని అన్నారు. ప్రజల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరిచి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేష్, ప్రసాద్ తివారీ, పడాల మధుకర్ గౌడ్, బొల్లావెని రాజబాపు, మెకార్తి రాజన్న, జనగామ తిరుపతి,జంగం సమ్మయ్య, పుదారి నారాయణ, నర్సింగుల వెంకన్న, అంబల రాజన్న, తివారి విశాల్, రెవెళ్లి శ్రీకాంత్ పాల్గొన్నారు.

గ్రామ స్థాయి క్రీడాకారుల గుర్తింపుకే సీఎం కప్ క్రీడలు



నవతెలంగాణ-హాజీపూర్

గ్రామీణ ప్రాంతం క్రీడాకారుల ప్రతిభను వెలికితీసి వారికి గుర్తింపు లభించే విదంగా చర్యలు తీసుకోవటంలో భాగంగా సీఎం కప్ క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్టు ఎంపీపీ స్వర్ణలత శ్రీనివాస్ అన్నారు. మండలలోని రాంపూర్ సరస్వతి శిశు మందిర్ పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించిన మండల స్థాయి సీఎం కప్ పోటీలు బుధవారం ముగిశాయి. మండల స్థాయిలో ఖోఖో, కబడి, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో గెలుపొందిన క్రీడాకారులకు ఆమె ఎంపీడీఓ అబ్దుల్ హై, తహసీల్దార్ రాజలింగుతో కలిసి మెడల్ తో పాటు ప్రశంసాపత్రం అందజేశారు. రెండు రోజుల పాటు జరిగిన క్రీడా పోటీలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఎంపీపీ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే పల్లెలను అభివృద్ధి చేసే పనులు కొనసాగుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వాలు పల్లెలను పట్టించుకోక పోవడంతో అభివృద్ధికి దురమైయ్యాయనారు. గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో కూడా ఎంతో క్రీడాకారులు ప్రతిభ ఉన్న కానీ గుర్తింపు లేక సరైన ప్రోత్సాహం లేక ఆటలకి దూరంగా ఉండాల్సి వస్తుందని, అందుకే సీఎం కప్ పేరుతో మండల స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించి మెరుగైన ప్రతిభ కనబర్చిన వారికి ప్రోత్సాహం ఇచ్చి ఇంకా జిల్లా, రాష్ట్ర, జాతీయ పోటీలకు పంపించే వీలుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గోళ్ల శ్రీనివాస్, సర్పంచ్‌లు కొట్టే మహేందర్, పీఏసీఎస్ చైర్మన్ రామారావు, సునీల్ రావు పాల్గొన్నారు.

ఆరోగ్యానికి వ్యాయామం తప్పనిసరి

నవతెలంగాణ-నస్పూర్

మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే రోజుకు కనీసం 30 నిమిషాల వ్యాయామం చేయాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ డి.సంజీవరెడ్డి సూచించారు. బుధవారం ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా జనరల్ మేనేజర్ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులకు, ఉద్యోగులకు వైద్యులు బీపీ, షుగర్ పరీక్షలను చేయడంతో పాటు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ విరివిగా వైద్య పరీక్షలు చేయించుకొని వ్యాధి నిర్ధారణ అయిన తర్వాత సంబంధిత మందులను వేసుకోవాలని, అలాగే ఉద్యోగులు ఎవరికైనా తీవ్రమైన తలనొప్పి, అలసట, ఛాతిలో నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది గుండె కొట్టుకోవడంలో మార్పు, తల తిరగడం, నీరసం వంటి సమస్యలు ఉన్నట్లయితే తప్పనిసరిగా బీపీ, షుగర్ సంబంధిత పరీక్షలు చేసుకుని, నివారణ చర్యలు తీసుకోవడానికి ప్రయత్నించాలని కోరారు. పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవడం, ధూమపానం, మద్యపానం మానివేయడం వంటివి చేయాలని సూచించారు. డివై సీఎంఓ డాక్టర్ పి.రమేష్ బాబు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లోకనాథ్ అధికారులకు, ఉద్యోగులకు రక్తపోటు రావడానికి గల కారణాలు అలాగే నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎస్ఓటూ జీఎం గోపాల్ సింగ్, ఏరియా ఇంజనీర్ రమేష్ బాబు, ఏజీఎం ఫైనాన్స్ మురళీధర్, డీజీఎం పర్సనల్ అరవింద రావు, డీజీఎం ఐఈడీ చిరంజీవులు, పర్సనల్ మేనేజర్ రాజేశ్వర్, ఎస్ఈ పర్చేజ్ చంద్రశేఖర్, ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ హనుమాన్‌గౌడ్, అడిషనల్ మేనేజర్ అమర్నాథ్, ఎస్టేట్స్ ఆఫీసర్ వరలక్ష్మి, లా ఆఫీసర్ ప్రబంధిత, సీనియర్ ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



18న మహాత్మ జ్యోతిబాపూలే నాటక ప్రదర్శన జయప్రదం చేయండి

నవతెలంగాణ-జన్నారం



మండల కేంద్రంలోని స్లేట్స్ హైస్కూల్ బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 18న నిర్వహించే మహాత్మా జ్యోతిబా పూలే నాటక ప్రదర్శనను జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులు కోరారు. బుధవారం ప్రెస్ క్లబ్‌లో జ్యోతిబాపూలే నాటక ప్రదర్శన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కోకన్వీనర్ కోడి జుట్టు రాజన్న మాట్లాడుతూ, గురువారం సాయంత్రం 6 గంటలకు స్లేట్ హైస్కూల్‌లో నిర్వహించే ఈ నాటక ప్రదర్శనను విజయవంతం చేయాలన్నారు. జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను ప్రజలకు తెలపడానికి, ఈ నాటక ప్రదర్శనను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ నాటక ప్రదర్శనను ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. బీసీ సంక్షేమ సంఘం నాయకులు కోదూరి చంద్రయ్య, బాలసాని శ్రీనివాస్‌గౌడ్, శ్రీధర్, మూల భాస్కర్‌గౌడ్, కదారుల నర్సయ్య, పిల్లి మల్లయ్య, అంజన్న పాల్గొన్నారు.

పొంచివున్న ప్రమాదం

నవతెలంగాణ-కౌటాల



మండలంలోని గురుడుపేట గ్రామంలో కరెంటు స్తంభం నుండి సపోట్ వైర్‌తో మధ్యలో ఇన్సులేటర్ పెట్టకపోవడంతో ప్రమాదం పొంచివుంది. బుధవారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ మెర్వెల్లి సునంద ఉప సర్పంచ్, వార్డుసభ్యులతో కలిసి వీధివీధి తిరుగుతూ ఈ ప్రమాదాన్ని గుర్తించారు. విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన వినిపించుకోవడంలేదని, గతంలో ప్రమాదం జరిగిన విషయం తెలిసినా విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆమె ఆరోపించారు. వర్షాకాలం భూమి పదునుగా ఉండడంతో ఇన్సులేటర్ లేక సపోట్ వైర్‌కు కరెంటు సరఫరా అయి ప్రమాదాల భారిన పడుతున్నారని, ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి తక్షణమే దీనిపై మరమ్మత్తు చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆమె హెచ్చరించారు. ఆమె వెంట రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు మెర్వెల్లి బ్రహ్మయ్య, ఉప సర్పంచ్ ముడిమడుగుల సుజాత, కార్యదర్శి సునీత, వార్డుసభ్యులు ఉన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-కెరమెరి

ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పెందూర్ మోతీరాం అన్నారు. బుధవారం మండలంలోని సాంగ్వి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన పథకాలలో కంటి వెలుగు ఒకటని తెలిపారు. ప్రజలందరు ఈ కార్యక్రమంలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. దృష్టి లోపలున్నా వారికి ప్రభుత్వమే ఉచితంగా కండ్ల జోడు అందజేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తొడసం జగనాథ్‌రావ్ ఎంపీటీసీ కొట్నాక సాకారం, ఎంపీడీఓ సత్యనారాయణగౌడ్, ఎంపీఓ సుదర్శన్ పాల్గొన్నారు.

జూన్ 4న ఛలో కొత్తగూడెం జయప్రదం చేయండి



నవతెలంగాణ-నస్పూర్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధాలకు వ్యతిరేకంగా జూన్ 4వ తేదీన కొత్తగూడెంలో ఏఐటీయూసీ, సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించే భారీ బహిరంగ సభను సింగరేణి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి, వెజ్ బోర్డు మెంబర్ వాసిరెడ్డి సీతారామయ్య పిలుపునిచ్చారు. బుధవారం సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ముస్కే సమ్మయ్య, ఏరియా కార్యదర్శి కొత్త కిషన్ రావు ఆధ్వర్యంలో ఆర్కె-7 గనిపై నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రం సింగరేణి సంబంధించిన బొగ్గు బ్లాక్‌లను వేలం వేస్తూ, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ దిశగా పనులను వేగవంతం చేస్తుందని విమర్శించారు. సింగరేణికి కొత్త బొగ్గు బ్లాగులు కేటాయించకపోగా, పాత బ్లాక్‌లను ఉపరితల గనులుగా మారుస్తూ సింగరేణి కార్మికులకు భవిష్యత్తు లేకుండా చేస్తున్నాయని మండిపడ్డారు. సింగరేణిలో బొగ్గు బ్లాకులు సింగరేణికే కేటాయించే వరకు ఏఐటీయూసీ పోరాటాలు చేస్తూనే ఉంటుందని, దీనికి కార్మికులు మద్దతు తెలిపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ నాయకులు గునుగంటి నర్సింగరావు, పారుపల్లి రాజేందర్, బీర రవీందర్, గజ్జి రమేష్, రవీందర్‌రెడ్డి, ఫిట్ సెక్రటరీలు మారేపెల్లి సారయ్య, ఆకుల లక్ష్మణ్, నాయకులు రేగుల శంకర్, నక్క శ్రీనివాసరావు, దుర్గం బానేష్, ఎండీ అన్వర్, తిరుపతి, అశోక్, జీపీ రావు, నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ, నాగరాజు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-కౌటాల

అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ నరసింహస్వామి అన్నారు. బుధవారం మండలంలోని తుమ్డిహేటి, వీర్దండి గ్రామాల్లో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకానికి 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల వయసు కలిగిన వారు నమోదు చేసుకోవాలన్నారు. సురక్షా బీమా యోజన పథనానికి 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వయసు కలిగిన వారు అర్హులని, ప్రతి ఒక్కరు బ్యాంకు ఖాతా కలిగి ఉండి అందులో డబ్బులు జమచేసుకుంటే సురక్షా బీమా పథకానికి సంవత్సరానికి రూ.20 చెల్లించినట్టయితే ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. జీవనజ్యోతి బీమా యోజన పథకానికి రూ.436 ఒక సంవత్సరానికి చెల్లించి రూ.రెండు లక్షల సాదారణ లేదా ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. ప్రతి సంవత్సరం రెన్యూవల్ చేసుకోవాల్సిన అవసరం ఉండదని, ఒక్కసారి ఈ పథకాలకు నమోదు చేసుకుంటే ఖాతాలో డబ్బులుంటే దానికదే రెన్యూవల్ అయిపోతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో అకౌంటెంట్ రాజేష్, సర్పంచ్ చరాందాస్, ఈజీయస్ ఫీల్డ్ అసిస్టెంట్ సుధాకర్, ఉపాధ్యాయుడు పోచాని, బ్యాంకు సిబ్బంది దిలీప్, సునీల్, ఋషి పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
గురువారం 18 మే 2023

నిజాయితీ చాటుకున్న ప్రవీణ్



నవతెలంగాణ-బోథ్

మండల కేంద్రానికి చెందిన అదిలాబాద్ జిల్లా విశ్వ బ్రాహ్మణ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బోథ్ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు మేడిచెల్మ ప్రవీణ్ తన నిజాయితీని చాటుకున్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం రాత్రి నిర్మల్ నుండి బోథ్ వస్తున్న ఆర్టీసీ బస్సులో మొబైల్ దొరికింది. వెంటనే ఆ మొబైల్‌ను స్థానిక పోలీస్ స్టేషన్‌లోని హెడ్ కానిస్టేబుల్‌కు అందించారు. అలాగే ఈ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తికి అందించాలని కోరారు. నిజాయితీ చాటుకొని పోలీస్‌స్టేషన్‌లో అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ ఆదిలాబాద్ శాఖ ఆధ్వర్యంలో గత నెల ఏప్రిల్ 10న నుండి టీటీసీ ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభించారు. కాగా బుధవారం పట్టణంలోని వినాయక చౌక్ శిశు మందిర్ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ ఆవునూరి కార్తీక్ నాయకులు ఉదయ్, మహేష్, అఖిలేష్, నిఖిల్ పాల్గొన్నారు.

అంగన్వాడీ సిబ్బందికి మాస్టర్ చెఫ్ పోటీలు

నవతెలంగాణ-దిలావర్‌పూర్

నర్సాపూర్(జి) మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ సెక్టర్‌లోని అంగన్వాడి టీచర్లతో మాస్టర్ చెఫ్ వంటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిరుధాన్యాలకు సంబంధించిన వంటకాలను అంగన్వాడి కార్యకర్తలు గ్రామ పెద్దల సమక్షంలో గర్భిణులు, బాలింతల ముందు ప్రదర్శించారు. మిల్లెట్ ఆఫ్ ద ఇయర్ సందర్భంగా ఆహార పదార్థాలపై అవగాహన కల్పించారు. న్యాయ నిర్ణేతలందరు బాలామృతం లడ్డును మొదటి బహుమతిగా, వడలను రెండవ బహుమతిగా నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి చిన్న రామయ్య ఎంపీపీ కోండ్ర రేఖా రమేష్, సర్పంచ్ రాంరెడ్డి, ఎంపీడీవో అల్లాడి వనజ, సిడిపిఓ నాగమణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ రజనీదేవి, మండల అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

అత్యవసర సమయంలో రక్తదానం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రాణదాత వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం ఆదిలాబాద్ నుండి మహారాష్ట్రకు వెళ్లి ఓ-నెగెటివ్ బ్లడ్ ఇచ్చి ఒకరు ఉదరత చాటుకున్నారు. మహారాష్ట్ర పార్డీ-బి గ్రామానికి చెందిన మాధరపు ఉషమ్మ ఇటీవల అనారోగ్యంతో మహారాష్ట్రలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఆపరేషన్ కొరకు అత్యవసరంగా '0' నెగెటివ్ రక్తం అవసరమని వైద్యులు సూచించారు. సోషల్ మీడియా ద్వారా విషయం తెలుసుకున్న ప్రాణదాత వెల్ఫేర్ సొసైటీ సభ్యులు స్పందించారు. నిపాని గ్రామానికి చెందిన ఇర్ఫాన్‌తో రక్తదానం చేయించారు. దీనికిగాను కుటుంబ సభ్యులు ఫౌండేషన్ సభ్యులు దినేష్, రమేష్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఫౌండర్ డా.రమేష్ మాట్లాడుతూ సేవలకు ప్రాణదాత సొసైటీ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని తెలియజేశారు.

పలుచోట్ల భూమి పూజ వాల్‌పోస్టర్ల విడుదల

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 29న నిర్వహించనున్న సంఘ స్థల భూమి పూజా కార్యక్రమానికి మాదిగలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని కోరుతూ నాయకులు పలు మండలాల్లో భూమి పూజ వాల్ పోస్టర్లను విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం జైనథ్, బేల, తలమడుగు, బోథ్, అదిలాబాద్ మండలాల్లో విస్తృతంగా పర్యటిస్తూ భూమి పూజ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో 29న జరిగే భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే జోగు రామన్న హాజరుకానున్న నేపథ్యంలో ప్రజలు అధిక సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమ సంఘం నాయకులు అలాల్ అజయ్, నలగంటి నవీన్, ఈర్ల దయాకర్, నెమలికొండ దయాకర్, రొడ్డ సాగర్, దర్శనాల ఎవన్, అన్నెల వసంత్ పాల్గొన్నారు.

ఏజన్సీ గిరిజనుల్లో రక్తహీనతను రూపుమాపాలి

- జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు అనంత్ నాయక్



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

ఉట్నూర్ ఏజెన్సీలో రక్త హీనతను రూపుమాపాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు అనంత్ నాయక్ వైద్య సిబ్బందికి సూచించారు. బుధవారం ఆయన జిల్లా కేంద్రం నుంచి ఉట్నూర్ వెళ్తూ స్థానిక పిహెచ్‌సిని సందర్శించారు. రోజు వారీగా వచ్చే ఓపిల సంఖ్య, ప్రతి నెలలో ఆసుపత్రిలో అయ్యే కాన్పుల సంఖ్యపై ఆరా తీశారు. గర్భిణులను గ్రామాల నుంచి ఆసుపత్రి వరకు వాహనంలో తరలించాలని సూచించారు. వారికి ఎలాంటి న్యూట్రిషన్ ఆహారం అందిస్తున్నారని ప్రశ్నించారు. గర్భిణులకు సుఖ ప్రసవంతో పాటు కెసిఆర్ కిట్‌ను అందిస్తున్నామని అధికారులు తెలిపారు. దానితో పాటు ప్రభుత్వం మగ, ఆడ పిల్లలకు అందిస్తున్న పారితోషకం గురించి వివరించారు. ఎట్టి పరిస్థితుల్లో మాతా, శిశు మరణాలు జరుగకుండా గిరిజనులకు నాణ్యమైన వైద్యం అందించాలని పేర్కొన్నారు. ఆయన వెంట డీఎంహెచ్.ఓ నరేందర్ రాథోడ్, డిప్యూటీ డీఎంహెచ్ఓ విజయ్‌కుమార్, స్థానిక డాక్టర్ శ్రీకాంత్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-రెబ్బెన

గోలేటి గ్రామానికి చెందిన సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు రవి ఇల్లు శుక్రవారం షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధం కావడంతో సేవాలలాల్ సేన జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రూప్‌లాల్ నాయక్ బాధితులను పరామర్శించారు. శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి తరుచు కరెంట్ పోవడం, రావడంతో షార్ట్ సర్క్యూట్ సంభవించినట్లు బాధితులు ఆయన దష్టికి తీసుకెళ్లారు .అనంతరం సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు మాట్లాడారు. అగ్ని ప్రమాదంతో నష్టం వాటిల్లిందని, సుమారు రూ.15లక్షల విలువ గల టేకు కర్ర, ద్విచక్ర వాహనం, బోర్‌వెల్ సామగ్రి మొత్తం రూ.20లక్షల నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. అధికారులు నష్ట పరిహారం అంచనా వేసి ఉన్నతాధికారులకు పంపాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 20లక్షల నష్ట పరిహారం బాధిత కుటుంబానికి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట సేవాలాల్ సేన నియోజకవర్గ ఇన్‌చార్జి బాదావత్ శివాజీ, తుమ్మగూడ ఉప సర్పంచ్ ధన్‌రాజ్, గోలేటి పట్టణ అధ్యక్షుడు తిరుపతి, నగేష్ పాల్గొన్నారు.

ఉద్యోగుల రవాణా, భద్రత అవగాహన పక్షోత్సవాలు

నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్‌పై ఉద్యోగులను గనిలోనికి తరలించేందుకు ఉపయోగించే వాహనాలపై ఉద్యోగుల రవాణా భద్రత అవగాహన పక్షోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ పురుషోత్తమరెడ్డి హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ ఈ పక్షోత్సవాలు మే 31 వరకు కొనసాగుతాయని తెలిపారు. ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుల్లో పెద్ద పెద్ద మిషనరీ నడుస్తుంటాయని, అటువంటి ప్రదేశాలలో వాహనాలను జాగ్రత్తగా నడిపిస్తూ, రక్షణ సూత్రాలు తప్పనిసరిగా పాటిస్తూ, వాహనానికి వాహనానికి మధ్యన 50 మీటర్ల దూరం ఉండేటట్టు చూసుకోవాలని తెలియజేశారు. అదే విధంగా అత్యవసరం అయితే తప్ప భారీ యంత్రాలు నడిచే దారిలో కాకుండా, మాములుగా వాహనాలు నడిచే దారిలోనే ప్రయాణించాలని కోరారు. ఆ విధంగా చేసినప్పుడు మాత్రమే ప్రమాదరహిత ఉత్పత్తి సాధించవచ్చని తెలిపారు. అనంతరం ఉద్యోగులతో రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కాలరీ మేనేజర్ సుధీర్ జక్కులవార్, ప్రాజెక్ట్ ఇంజినీరు చంద్రశేఖర్, రక్షణాధికారి శ్రీనివాస్, అధికారుల సంఘం గని ప్రతినిధి శ్యాంసుందర్ రావు, సర్వే అధికారి సంపత్, సంక్షేమ అధికారి శంకర్, ఎఐటియుసి నాయకులు బాజీసైదా, హెచ్ఎంఎస్ నాయకులు జీవన్ జోయెల్ పాల్గొన్నారు.

వీఓఏల సమ్మె మరింత ఉధృతం

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమొల్ల కిరణ్



నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

కనీస వేతనం, ఉద్యోగ భద్రత వంటి న్యాయమైన డిమాండ్ల సాధనకు సమ్మె బాటపట్టిన వీఓఏల పట్ల ప్రభుత్వ సానుకూలంగా స్పందించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ హెచ్చరించారు. బుధవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐకేపీ వీఓఏలు గత 30 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కోసం సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేకపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఐకేపీ వీఓఏల న్యాయమైన డిమాండ్లను చర్చించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సమ్మెను మరింత ఉదతం చేస్తామని హెచ్చరించారు. ఐకేపీలో గత 20 సంవత్సరాలుగా గ్రామాలలో విధులు నిర్వహిస్తున్న వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి గుర్తింపు కార్డులను మంజూరు చేయాలని కోరారు. సదరు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనంగా రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రూ.10 లక్షల ఆరోగ్య బీమా కల్పించి అర్హులైన వీఓఏలను సీసీలుగా ప్రమోట్ చెయ్యాలని డిమాండ్ చేశారు. మే 22 న జిల్లా కలెక్టర్ కార్యాలయం, 29న సెర్ప్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాలను పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఓఏ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజేష్, నాయకులు తాజోద్దీన్, విజయ్, రామన్న, అరుణ్, కమల, రాజమణి, శ్యామ్‌రావ్ పాల్గొన్నారు.

పాలిసెట్ ప్రవేశ పరీక్ష ప్రశాంతం



నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

పాలిటెక్నిక్‌లో ప్రవేశాల కోసం నిర్వహించిన పాలిసెట్ ప్రవేశ పరీక్ష ఆదిలాబాద్ జిల్లాలో ప్రశాంతంగా జరిగింది. జిల్లా వ్యాప్తంగా ఐదు పరీక్ష కేంద్రం ఏర్పాటు చేశారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి ముప్పై నిమిషాల వరకు ఈ పరీక్ష సాగింది. ఒక్క నిమిషం నిబంధన అమలు ఉండడంతో విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు గంట ముందుగానే చేరుకున్నారు. 10 గంటల నుంచి లోపలకి అనుమతించారు. మొత్తం 1201 విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 1117 విద్యార్థులు హాజరయ్యారని 84 విద్యార్థులు గైర్హాజరైనట్లు జిల్లా పాలీసెట్ పరీక్ష కోఆర్డినేటర్ భరద్వాజ తెలిపారు. హాజరైన వారిలో 586 మంది అబ్బాయిలు, 531 మంది అమ్మాయిలు ఉన్నారు. అబ్బాయిల హాజరు శాతం 93.31,అమ్మాయిల హాజరు శాతం 92.67 ఉంది మొత్తంగా ప్రవేశ పరీక్ష హాజరు శాతం 93.01 హాజరయ్యారన్నారు. స్థానిక ప్రభుత్వ సంజయ్ గాంధీ పాలిటెక్నిక్ పరీక్ష కేంద్రాన్ని కోఆర్డినేటర్ భరద్వాజ పరిశీలించారు. విద్యార్థుల హాల్ టికెట్‌ను క్షుణంగా పరిశీలించి లోపలికి అనుమతించారు.

నిమిషం నిబంధన పకడ్బందీగా అమలు

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన పాలిసెట్ ప్రవేశ పరీక్షలో ఒక్క నిమిషం నిబంధనను అధికారులు పకడ్బందీగా అమలు చేశారు. స్థానిక ప్రభుత్వ సంజయ్ గాంధీ పాలిటెక్నిక్ కళాశాల పరీక్ష కేంద్రానికి ఓ విద్యార్థి ఆలస్యంగా రావడంతో సిబ్బంది అధికారులు అనుమతికి నిరాకరించారు. 11 గంటలకు పరీక్ష ప్రారంభంగా 11.02 నిమిషాలకు ఇచ్చోడకు చెందిన ఓ విద్యార్థిని పరీక్ష కేంద్రానికి వచ్చింది. కాగా లోపలికి అనుమతించకపోవడంతో విద్యార్థినితో వచ్చిన ఓ వ్యక్తి అధికారులను కాసేపు వేడుకున్నప్పటికి అనుమతి నిరకరించారు. అనంతరం అధికారులపై కొంత ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఎందుకు అనుమతించారు అంటూ ప్రశ్నించాడు. కోర్టుకు వెళ్తా పిటిషన్ వేస్తా అంటూ మాట్లాడుతూ వెళ్లిపోయాడు. అలాగే బజారత్నూర్ మండలం నుండి మరో విద్యార్థిని ఆలస్యంగా రాగా ఆమెను సైతం లోపలికి అనుమతించలేదు. చేసేదేమీ లేక వెనుతిరిగారు.

వెనుదిరిన ఇద్దరు విద్యార్థులు

పట్టణంలోని మరో పరీక్ష కేంద్రమైన టీటీడబ్ల్యూఆర్ డిగ్రీ కళాశాలలో ఇద్దరు విద్యార్థులు 10 నిమిషాలకు పైగా ఆలస్యంగా వచ్చారు. అప్పటికే స్థానిక సిబ్బంది అధికారులు గేట్ మూసేశారు. ఇందులో ఒకరు నార్నూర్ నుండి రాగా, మరొకరు పట్టణంలోని షాద్ నగర్ నుండి వచ్చారు. లోపలికి వెళ్లేందుకు కాసేపు ప్రయత్నించినప్పటికి సాధ్యం కాలేదు. చేసేదేమీ లేక వెనుతిరిగారు.

'ఎవరి మనోభావాలు దెబ్బతీయలేదు'



నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

ఇటీవల ఓ పార్టీకి చెందిన నాయకుడిని అధికార పార్టీకి చెందిన మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని మున్సిపల్ కార్యాలయంలో హెచ్చరించే వీడియో వైరల్ కావడంతో తాను ఎవరి మనోభావాలను దెబ్బ తీయలేదని తెలిపారు. బుధవారం స్థానిక ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని మాట్లాడుతూ గంద్రత్ మహేందర్ అనే ఓ పార్టీ నాయకుడు మున్సిపల్ కార్యాలయంలోని అధికారులు, సిబ్బందిపై అనుసరిస్తున్న వైఖరిని మాత్రమే తాను వ్యతిరేకించానని పేర్కొన్నారు. వైరల్ అయిన సదరు వీడియోలో తాను ఎవరి మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించలేదని వివరణ ఇచ్చారు. తనపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్, ఇతరులు చేసిన ఆరోపణలను ఖండించారు. ఏ వర్గాన్ని తాను దూషించలేదని ప్రతి వర్గంతో తనకు మంచి సంబంధాలు ఉన్నాయని వివరించారు. బీజేపీ నాయకుడు గంద్రత్ మహేందర్ మున్సిపల్ కార్యాలయంలోని అధికారులు, సిబ్బందిపై ఒత్తిడి పెంచుతూ ఇబ్బందికి గురి చేయడంతోనే తాను ప్రశ్నించాల్సి వచ్చిందని అన్నారు. పాయల్ శంకర్ తాను ఓ కులాన్ని కించపరిచే విధంగా వ్యవహరించానని తన వ్యాఖ్యలను వక్రీకరించడం సరికాదన్నారు. రాజకీయ లబ్ది కోసం పాయల్ శంకర్ మాట్లాడే విధానం మార్చుకోవాలని హితవు పలికారు. తానెక్కడా కులం ప్రస్తావన తీసుకురాలేదని స్పష్టం చేసిన ఆయన అనవసర వైషమ్యాలు రెచ్చగొట్టేలా ప్రయత్నించొద్దని హెచ్చరించారు. ఎమ్మెల్యే జోగురామన్న చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే అనవసర దుష్ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. కుల, మతాలకు అతీతంగా పట్టణ అభ్యున్నతే లక్ష్యంగా కృషి చేస్తున్నామని, ఏ కులాన్ని కించపరిచేలా వ్యవహరించబోమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు ఆవుల వెంకన్న, సాయి ప్రణయ్, నాయకులు కొండ గణేష్, ధమ్మాపాల్, మోబిన్, ఇజ్జగిరి సంజయ్, ఎజాజ్, అతిక్, ఆసిఫ్ పాల్గొన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-ముధోల్

ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అయిషా అఫ్రోజ్ ఖాన్ అధ్యక్షుతన బుధవారం మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. ఉదయం 11:30 లకు జరుగాల్సిన సమావేశం మధ్యాహ్నం 12:21కి ప్రారంభమైంది. గ్రామలల్లో మిడిల్ పోల్స్, చెడిపోయిన స్తంభాలను తొలగించి నూతన స్తంభాలు వేయాలని, వదులుగా ఉన్న తీగలను సరిచేయాలని సభ్యులు అధికారులకు సూచించారు. డీడీలు కట్టిన వారికి ట్రాన్స్‌ఫార్మర్స్‌లు ఇవ్వాలని ట్రాన్స్ కో ఏఈ కి పలుమార్లు విన్నవించిన సమస్య పరిష్కారం చేయడం లేదని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాలనే సంబంధిత ఏఈ సర్వసభ్య సమావేశంకు రాకుండా సెలవు పెట్టి సబ్ ఇంజనీరుకు పంపడం ఎంతవరకు సబబు అని సభ్యులు సర్పంచ్‌లు రాంచందర్, సాయినాథ్, సత్యయ్య, రాంరెడ్డి, రాజేందర్, ఎంపీటీసీ భూమెష్‌లు సభదృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత శాఖ అధికారులకు బదులు వారి కింది స్థాయి అధికారులను పంపడం సరి కాదని పేర్కొన్నారు. ఐకేపీ వీఓఏల సమస్యలు పరిష్కరం చేయాలని ఈ విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని సభ్యులు సభలో చర్చించారు. ఆయా శాఖల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. సర్వసభ్య సమావేశానికి నూతనంగా ఎంపికై వచ్చిన భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబుకు, ముధోల్ తహసీల్దార్ తుకారాం అధికారులు, సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ సురేష్ బాబు పాల్గొన్నారు.

ఆంక్షలు లేకుండా జొన్న కొనుగోళ్లు చేపట్టాలి

ఆదిలాబాద్ టౌన్ : రబీలో పండించిన జొన్న పంటను పరిమితి లేకుండా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని తాంసి మండలం జామిడి గ్రామ రైతులు డిమాండ్ చేశారు. జొన్న పంట కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులు పండించిన పంటను గిట్టుబాటు ధరతో కొనుగోలు చేయాలని బుధవారం కలెక్టరేట్ ఎదుట రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ రబీ సీజన్‌లో ఎకరాకు 15 నుండి 20 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని, ప్రభుత్వం మాత్రం ఎకరాకు 5 క్వింటాల్లు కొనుగోలు చేస్తామని ప్రకటించటాన్ని తప్పుపట్టారు. మిగతా 10 నుండి 15 క్వింటాళ్ల జొన్న పంటను ఎవరు కొనాలని ప్రశ్నించారు. ప్రభుత్వం స్పందించి ఆంక్షలు లేకుండా కొనుగోళ్ల చేపట్టాలని డిమాండ్ చేశారు.

ముగిసిన సీఎం కప్ క్రీడా పోటీలు



నవతెలంగాణ-భీమిని

మండలంలోని తెలంగాణ క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు బుధవారం ముగిశాయి. రెండవ రోజు పోటీలను ఎంపీపీ పోతురాజుల రాజేశ్వరి, బెల్లంపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ నిరంజన్ గుప్తా, ఎంపీఓ శేఖ్ సఫ్దర్‌అలీ అద్వర్యంలో వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో షార్ట్ పుట్ మరియు 100 మీటర్‌ల పరుగు పందెం క్రీడలను నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులను, ప్రశంస పత్రాలను అందజేశారు.

కుభీర్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సీఎం కప్ క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బుధవారం ఎంపీపీ తూము లక్ష్మిబాయి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గ్రామీణ స్థాయి క్రీడా కారుల ప్రతిభను వెలికి తీసేందుకే ఈ పోటీలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, సర్పంచ్ మీరా విజయ్ కుమార్, వైస్ ఎంపీపీ మొహినొద్దీన్, ఎంపీడీఓ కవిరాజ్, తహసీల్దార్ విశ్వంబర్, ఏంఈఓ చంద్రకాంత్, మండల రైతు అధ్యక్షుడు పుప్పాల పీరాజి, బీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూము రాజేశ్వర్, నాగాలింగం, సూది రాజన్న, కళ్యాణ్ పాల్గొన్నారు.

గోదావరి నదిలో వృద్ధురాలి మృతదేహం లభ్యం

నవతెలంగాణ-బాసర

గోదావరి నదిలో బుధవారం గుర్తు తెలియని వృద్ధురాలి మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై మహేష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు రెండవ పుష్కర ఘాట్ వద్ద నదిలో మతదేహాన్ని గజ ఈతగాళ్ల సహాయంతో వెలికి తీయగా వృద్ధురాలిగా గుర్తించినట్లు పేర్కొన్నారు. మృతురాలి వయస్సు 55 నుంచి 60 సంవత్సరాల వరకు ఉంటుందని, ఇతర ఆధారాలు లభించలేదని తెలిపారు. మిగితా వివరాలకై స్థానిక పోలీసులను సంప్రదించాలని ఎస్సై కోరారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

రేణుకా సిమెంట్స్ పేరుతో తీసుకున్న భూములు తిరిగి ఇవ్వాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రేణుక సిమెంట్ ఫ్యాక్టరీ పేరుతో మోసపోయిన ఆదివాసి రైతులకు తిరిగి భూములు ఇప్పించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుహాసినిరెడ్డి అన్నారు. ఈ విషయమై జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు అనంత్ నాయక్‌ను బుధవారం కలెక్టరేట్ లో కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సుహాసినిరెడ్డి మాట్లాడుతూ ఆదిలాబాద్ రూరల్ మండలంలోని రేణుక సిమెంట్ ఫ్యాక్టరీ కోసం స్థానిక ఎమ్మెల్యే స్వయంగా వెళ్లి ఆదివాసీల వ్యవసాయ భూములు తీసుకుని 5 సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఇప్పటివరకు పరిశ్రమ ప్రారంభం కాలేదన్నారు. జీఓ నెంబర్ 40 ప్రకారం మూడు సంవత్సరాలలో పూర్తి చేసి, నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉన్న ఇప్పటి వరకు పరిశ్రమ పనులు ప్రారంభం కాలేదని, వీరంతా నిరుపేద కుటుంబాలకు చెందిన వాళ్ళనీ, భూములు వాళ్ళకి వచ్చేలా న్యాయం చేయాలని, అలాగే ఎస్టీ కమీషన్ సభ్యులు వస్తే జిల్లా కలెక్టర్ అందుబాటులో లేకపోవడం, తమ సమస్యను విన్నవించదానికి వచ్చిన ఆదివాసులతో ఎస్పీ ప్రవర్తించిన తీరు సరిగా లేదని, వెంటనే వారికి భూములు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భూ నిర్వాసితులు, బీజేపీ నాయకులు ఉన్నారు.

22 నుంచి గడప గడపకు కాంగ్రెస్

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

ఇచ్చిన హామీలు విస్మరించిన ప్రభుత్వాల వైఖరిని ప్రజలకు తెలియజేసేలా కాంగ్రెస్ కార్యక్రమాలను చేపడుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గంద్రత్ సుజాత అన్నారు. బుధవారం ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన సభలో ప్రియాంక గాంధీ యూత్ డిక్లరేషన్‌ను ప్రకటించారని తెలిపారు. ఈ నెల 22 తేదీన సోమవారం నుంచి యూత్, రైతు డిక్లరేషన్‌ను ఇంటింటికి తీసుకువెళ్లి ప్రజలకు వివరిస్తానని చెప్పారు. ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు ఏ విధంగా విస్మరించాయో ప్రజలకు తెలియజేస్తామన్నారు. పీసీసీ ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన తెలంగాణ ఇచ్చిన పార్టీగా ప్రజలకు చైతన్య పరుస్తామన్నారు. ఈ సమావేశంలో మాజీ సొసైటీ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి, కన్య ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆరే పోచన్న, మాజీ కౌన్సిలర్ మున్నా, జైనథ్ మండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గంగన్న, మాజీ ఉపసర్పంచ్ రాజేశ్వర్, వినోద్, రసం కిస్తూ, దండు మధుకర్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్‌రెడ్డి, ఆలాలి అశోక్, విట్టల్, దివాకర్, కృష్ణ, సారంగ రావు, ఫయిమ్ ఉన్నారు.

పీపీని కలిసిన సర్కిల్ పోలీసులు

నవతెలంగాణ-ఖానాపూర్ రూరల్

పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా రెండవసారి బాధ్యతలు చేపట్టిన స్థానిక సీనియర్ న్యాయవాది కల్వకుంట్ల వినోద్‌రావును ఖానాపూర్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నారాయణ నాయక్ బుధవార మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఎంటీ ఎస్ఐలు ఆర్.శంకర్, రజనీకాంత్, న్యాయవాది వెంకట్ మహేంద్ర ఉన్నారు.

21న ఎస్సీ స్టడీ సర్కిల్ ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆదిలాబాద్ ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా బ్యాంకింగ్, ఆర్ఆర్‌బీ ఇతర పోటీ పరీక్షల కోసం ఇచ్చే ఐదు నెలల ఉచిత ఫౌండేషన్ కోచింగ్ కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 21 ఉదయం 11 గంటలకు అదిలాబాద్ జిల్లా కేంద్రంలో ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సజీవన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు 17 నుండి వెబ్ సైట్ ద్వారా హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు.